క్లుప్తంగా

కట్టుబాట్లు తప్పం



ఎస్‌ఐని సత్కరిస్తున్న మత్స్యకార గ్రామ కాపులు

వాకాడు: మత్స్యకార గ్రామాల్లో తరతరాల నుంచి వస్తున్న గ్రామ కట్టుబాట్లు, ఆచారాలను పాటించడానికి కృషి చేస్తామని తూపిలిపాళెం గ్రామ మత్స్యకార కాపులు తెలియజేశారు. పెద్ద కాపు మహేంద్ర, రెండో కాపు పామంజి గోవిందయ్య, మూడో కాపు వాయల సుబ్రమణ్యం బుధవారం ఎస్‌ఐ పవన్‌కుమార్‌ను కలిసి సత్కరించారు. గ్రామంలో అమలవుతున్న గ్రామ కట్టుబాట్లను వివరించారు. వైస్ ఎంపీపీ వి.వెంకటరమణయ్య పాల్గొన్నారు.

బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు



చిల్లకూరు : రేషన్ బియ్యం సరఫరాలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆయన బుధవారం రైటార్ సత్రం, చింతవరం, రామారెడ్డిపాళెం గ్రామాల్లో బియ్యం సరఫరా చేసే వాహనాలను తనిఖీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ఎన్ని రకాల వస్తువులు ఇస్తున్నారు, తూకం తక్కువ ఇస్తున్నారా తదితర విషయాలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో బియ్యం మాత్రమే ఇస్తున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. బియ్యం పంపిణీలో కొంతమంది డబ్బాతో కొలిచి ఇస్తున్నారని తెలిపారు. వీఆర్వో రమణయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



సైకిళ్లు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

వాకాడు : స్థానిక ఎస్‌ఏఎల్‌సీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలోని దివ్యాంగులకు బుధవారం ఆలిమ్‌కో సంస్థ సహకారంతో ట్రై సైకిళ్లు, స్టిక్స్, వినికిడి పరికరాలు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌రావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవోలు

దొరవారిసత్రం : మండలంలోని అయ్యపాళెం గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈవోలు మునిశేఖర్, కృష్ణయ్య తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూప్రకారం జగనన్న గోరు ముద్ద పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. నాడు నేడు పనులతో పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు.

రైతులకు యూరియా పంపిణీ

చిల్లకూరు : యూరియా లేదని రైతులు ఆందోళన చెందవద్దని ఏవో జి.భవాని తెలిపారు. ఆమె బుధవారం కడివేడు, చిల్లకూరు, ముత్యాలపాడు ఆర్బీకేల పరిధిలోని రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఆర్బీకేలోనూ యూరియా, డీఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిల్లకూరులోని రెండు ఆర్బీకేల్లో ప్రస్తుతం 900 బస్తాలు యూరియా అందుబాటులో ఉందని, కడివేడులో 400 బస్తాలు ఉన్నట్టు తెలిపారు. ముత్యాలపాడు ఆర్బీకేకు సంబంధించి రైతుల అవసరం నిమిత్తం మరో లోడు తెప్పిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ సహాయకులు సరిత, చెంచుక్రిష్ణయ్య, శివ, మనోహర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీకే ఎరువుల విక్రయం

కలువాయి: ప్రభుత్వ నిబంధనల మేరకు ఎమ్మార్పీకే ఎరువులను విక్రయించాలని వ్యవసాయాధికారి వి.ప్రతాప్ ఆదేశించారు. ఆయన బుధవారం కలువాయిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. విక్రయాలను డీబీటీలో నమోదు చేయకపోవడాన్ని గుర్తించి వ్యాపారులకు తగు సూచనలు చేశారు. యూరియా నిల్వలు లేవన్న ఆందోళన చెందొద్దన్నారు. ఇప్పటికే ఆర్బీకేల ద్వారా 254 టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని, అవసరమైన వారు పేర్లు నమోదు చేసుకుంటే మళ్లీ తెప్పిస్తామని చెప్పారు.

మాట నిలుపుకున్న సీఎం జగన్

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- అవ్వాతాతలకు రూ.3 వేల పింఛను పంపిణీ



సభలో మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: అవ్వాతాతలకు పింఛను పెంచుతామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల్లో కొత్తగా మంజూరైన వైఎస్సార్ పింఛను కానుకను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం విడతల వారీగా పింఛను మొత్తాన్ని పెంచారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తం పింఛను ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. రాపూరు మండలంలో కొత్తగా 112, కలువాయిలో 411, సైదాపురంలో 103 పింఛన్లు మంజూరైనట్టు చెప్పారు. గతంలో పింఛన్ కోసం ప్రజలు పడికాపులు పడాల్సి వచ్చేదని, నేడు వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి అందజేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే వెంకటగిరి నియోజకవర్గంలో సేవ చేసుకునే భాగ్యం తనకు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి, నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, సర్పంచ్ జయమ్మ, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, శశిరెడ్డి, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, వెంటసుబ్బయ్య, నరసింహారెడ్డి, కలువాయి నాయకులు కృష్ణారెడ్డి, సైదాపురం మండల కన్వీనర్ రవికుమార్, ప్రభాకర్‌రెడ్డి, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛను మొత్తం పెంచిన ఘనత జగన్‌దే

గూడూరు రూరల్ : 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పింఛను మొత్తాన్ని రూ.3 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ తెలిపారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని జీఎస్‌ఆర్ మున్సిపల్ పాఠశాలలో బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ, రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.3 వేలు పింఛనును అందజేస్తున్నట్టు తెలిపారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పింఛను మొత్తం అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే ముఖ్యమంత్రి లక్ష్యమని, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ కింద వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచారని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్న వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం పింఛనును రూ.3 వేలకు పెంచిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని అవ్వాతాతలు మరచిపోరన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు బత్తిని విజయకుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, సురేష్‌రెడ్డి, సాయి, హాషిం, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, ఆరోగ్య సురక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



రాపూరు సభలో పాల్గొన్న పింఛనుదారులు



వృద్ధురాలికి కళ్ల అద్దాలు అందజేస్తున్న దేవసేనమ్మ

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



నాయుడుపేట : ఉపాధ్యాయినులకు సన్మానం



వాకాడు గురుకుల పాఠశాల ఉపాధ్యాయినులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ దాసరి అంజమ్మ

నాయుడుపేట : మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి విద్య ఆవశ్యకతను తెలిపిన మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే అని డిప్యూటీ డీఈవో శివప్రకాష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మార్సీలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయినులు సత్యశీల, ఇందిర, రాజ్యలక్ష్మిని సన్మానించారు. ఎంఈవో మునిరత్నం, ఉపాధ్యాయులు చంద్రయ్య, రాజేష్‌ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు : ఓడూరు పంచాయతీ పున్నపువారిపాళెం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం స్వతంత్ర కుమారి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అలాగే పారిచెర్లవారిపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రజేంద్రరెడ్డి, కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులు సావిత్రి బాయి పూలే జీవిత కథను నాటక రూపంలో ప్రదర్శించారు. హెచ్‌ఎం బండ్ల సుదాకర్, శివరామిరెడ్డి, మాదవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓజిలిలో..

ఓజిలి: మండలంలోని కురుగొండ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. హెచ్‌ఎం ఐవీ రమణయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మానమాల ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భవాని, ఉపాధ్యాయులు డిల్లీరాణి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్‌లో..

గూడూరు రూరల్ : మండలంలోని విందూరు జెడ్పీ హైస్కూల్, బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం బాలాజీ, పౌరశాస్త్ర అధ్యాపకుడు ప్రవీణ్‌గురు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్‌లో..

నాయుడుపేట టౌన్ : మహిళల విద్యాభివృద్ధి కోసం పరితపించిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అని పలువురు కొనియాడారు. పట్టణంలోని పాత బస్టాండు వద్ద బుధవారం సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలే విగ్రహాలకు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జె.మస్తాన్, షేక్ షరీఫ్, బాలాజీ, వినుకొండ శివ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కోటలో..

కోట : స్థానిక ఎమ్మార్సీలో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులు షెహతాజ్, శ్యామల, అనూరాధను ఎంపీపీ దాసరి అంజమ్మ, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో భవానీ సన్మానించారు. ఎంఈవోలు శైలజ, మస్తానయ్య, టీచర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక గురుకుల, సెయింట్ పాల్స్ ఇంగ్లిష్ మీడియం, ముట్టెంబాక ప్రాథమిక తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈవో నసీం అలీ, ఉపాధ్యాయులు టీవీ రమణయ్య, సుమంత్, అశ్విని, నిర్మల, శోభారాణి పాల్గొన్నారు.

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం



నాయుడుపేట టౌన్ : వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నాయుడుపేట టౌన్ : రాష్ట్ర ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు దారా రవి, డి.లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు రూప, చంద్రకిరణ్, సుబ్బారావు, మౌనిక, కిరణ్మయి రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ ఆర్ఐ షాజహాన్, నాయకులు షేక్ షబ్బీర్, ఎ.బాబు, ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్ రెడ్డి

సూళ్లూరుపేట రూరల్ : ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టిసారించాలని ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వమించారు. కొరిడి, కడపత్ర, దామరాయి పంచాయతీల సర్పంచులు మాట్లాడుతూ ఇటీవ కురిసిన భారీ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్పందించిన ఎంపీపీ ఆర్‌అండ్‌బీ డీఈ పరమేశ్వర్‌తో ఫోన్ మాట్లాడారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అనంతరం జలజీవన్ మిషన్, నాడు నేడు, జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్షించారు. తహసీల్దార్ కె.రవికుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఓజిలి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా పింఛను మొత్తం పంపిణీ చేయనున్నట్టు ఈఓపీఆర్డీ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరుకావాలని కోరారు.

రేపు జగనన్న ఆరోగ్య సురక్ష-2

పెళ్లకూరు: మండలంలోని తాళ్వాయిపాడు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. ఈ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

గూడూరు రూరల్ : పురిటిపాళెం గ్రామంలో 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో మంగళవారం రాత్రి దాడి చేసినట్టు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వాకాటి శ్రీనివాసులును అరెస్టు చేసి అతని నుంచి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

పరీక్షా పే చర్చపై విద్యార్థులకు అవగాహన

దొరవారిసత్రం : మావిళ్లపాడు గ్రామ పరిధిలోని ఆదర్శపాఠశాల విద్యార్థులకు బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పరీక్షా పే చర్చపై ఎంఈవోలు మునిశేఖర్, కృష్ణయ్య, ప్రిన్సిపాల్ సుమలత అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ పరీక్షా పే చర్చపై ఆసక్తి కలిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో 12వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, తద్వారా ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి'

సైదాపురం: కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు కోరారు. ఊటుకూరులో బుధవారం సర్పంచ్ పెంచలయ్య అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ భాస్కర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏవో హైమావతి, ఏపీఎం రాధ, ఏఈ భాస్కర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

దక్కిలి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన బుధవారం దిగువ మార్లగుంట ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్దను పక్కాగా అమలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలు ప్రశ్నలు వేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు.

కండలేరులో 12.992 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 12.992 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వేమిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్



ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో ఎమ్మెల్యే సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని బుధవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తిరుపతి విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వేమిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డిని కలిశారు. వారి వెంట దువ్వూరు సతీష్‌రెడ్డి ఉన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి ఆదరించండి

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పిలుపు
- 15, 16 వార్డుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఆయన బుధవారం వెంకటగిరి పట్టణంలోని 15, 16వ వార్డుల్లో ఉన్న గొల్లపాళెం, కర్ణకమ్మ వీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా కులమతాలకు అతీతంగా పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ పాలనను తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతుశారద, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, కౌన్సిలర్లు ధనియాల రాధమ్మ, వహిదా, సుబ్బారావు, ఆరి శంకరయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు కళాధర్, దొంతు బాలకృష్ణ, సిహెచ్ మురళి, ఆవుల గోపాల్, కె రమేష్, తాజ్ ఉద్దీన్, మల్లిరెడ్డి, శివ, వలికల కృష్ణయ్య పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం 16వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నేదురుమల్లి కార్యాలయ సిబ్బంది తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలు, అధికారులు పాల్గొనాలని కోరారు.

నేదురుమల్లిని కలిసిన కామిరెడ్డి

వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని బుధవారం నెల్లూరు జిల్లా కో- ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కలిశారు. కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీ బాబు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు ఫఠాన్ తాజ్‌ఉద్దీన్, హబీబ్ మజైద్ ప్రెసిడెంట్ రసూల్, ఆలీ, బాబావలి, హుసేన్, రఫీ, ఇమామ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చీపురు పట్టిన మున్సిపల్ కమిషనర్



రోడ్డును శుభ్రం చేస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది

గూడూరు రూరల్ : గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, కార్యాలయ సిబ్బంది బుధవారం చీపుర్లు పట్టి రైల్వే స్టేషన్ నుంచి సంగం థియేటర్ వరకు రోడ్లను శుభ్రం చేశారు. కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పది రోజులుగా సమ్మె చేస్తున్నారని తెలిపారు. దీంతో పట్టణంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయిందన్నారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సహకరించాలని, స్వచ్ఛందంగా వస్తున్న ప్రైవేట్ కార్మికులకు అడ్డుపడరాదని సమ్మెలో ఉన్న కార్మికులను కోరారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు



106 పరుగులు చేసిన వెంకట రిషిత్



4 వికెట్లు తీసుకున్న సుశాంత్

వెంకటగిరి రూరల్ : పట్టణంలోని తారకరామా క్రీడా ప్రాంగణంలో బుధవారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-14 విభాగం క్రికెట్ పోటీలు హోరా హోరీగా సాగాయి. గ్రౌండ్-ఏలో కడప- కర్నూలు జట్ల మధ్య జరిగిన పోటీల్లో కర్నూలు జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 50 ఓవర్లకు 167 పరుగులు చేసింది. సాయి అభినవిష్ 57 పరుగులు చేయగా, ప్రశాంత్ 34 పరుగులు చేసి నాటవుట్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు 16.3 ఓవర్లకు 45 పరుగులు చేసి ఆలౌట్ అయింది. 122 పరుగుల తేడాతో కర్నూలు జట్టుపై కడప జట్టు విజయం సాధించింది.

గ్రౌండ్-బీలో...

నెల్లూరు- అనంతరపురం జిల్లాల మధ్య జరిగిన పోటీల్లో నెల్లూరు జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 50 ఓవర్లలో 242 పరుగులు చేసి 9 వికెట్లు కోల్పోయింది. వెంకట రిషి 106 పరుగులు, కళ్యాణ్ 50 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 35.4 ఓవర్లకు 110 పరుగులుచేసి ఆలౌట్ అయింది. చిరంజీవి 35 పరుగులు చేయగా, కిరణ్ కుమార్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతపురం జట్టుపై నెల్లూరు జట్టు 132 పరుగుల తేడాతో విజయం సాధించింది.

ఇంటింటికీ అయోధ్య రామయ్య అక్షింతలు



అయోధ్య రాముని అక్షింతలు అందజేస్తున్న మునిచంద్ర



ఊరేగింపుగా అక్షంతలను తీసుకువస్తున్న కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరులో బుధవారం అయోధ్య రాముని అక్షింతలను స్థానిక బీజేపీ నేత బిరదవాడ మునిచంద్ర ఆధ్వర్యంలో ఇంటింటా పంపిణీ చేశారు. అక్షింతలు అందుకున్న దంపతులు, భక్తులు ఈ నెల 22న అయోధ్య రామమందిర ప్రారంభం సమయంలో వినియోగించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

వెంకటగిరి రూరల్‌లో..

వెంకటగిరి రూరల్ : పట్టణంలోని 7వ వార్డులో కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అయోధ్య శ్రీరామ ఆలయం నిర్మాణంలో వినియోగించిన అక్షింతలు, కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. నాయకులు మల్లిరెడ్డి, నరేష్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్నకు చెబుదాం

ఓజిలి: గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎల్‌డీవో వాణి, ఎంపీపీ అరుణారెడ్డి తెలిపారు. ఈఓపీఆర్డీ మోహన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన వినతులను ఆన్‌లైన్ చేయడం ద్వారా వారికి పరిష్కారం చూపుతారని తెలిపారు. పేదల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు కార్యక్రమం చేపట్టారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల నుంచి 16 వినతులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు రమేష్, రేణుక, సిరాజ్‌బాషా, పెద్ద మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండు వాహనాల సీజ్

సైదాపురం: ఖనిజ సంపదను అక్రమంగా తవ్వేవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాసకుమార్ తెలిపారు. ఆయన ఆదివారం సైదాపురంలో అక్రమ మైనింగ్ చేస్తున్న పలు ప్రాంతాలను పరిశీలించారు. అక్రమంగా ఖనిజాన్ని తవ్వుతున్న హిటాచీ, టిప్పరును సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. ఎవరైనా అక్రమంగా ఖనిజాన్ని తవ్వుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు.